గెడా రంగారావు

"మర్డర్ కాంట్రాక్ట్"

హుస్సేన్ బాషా

"నన్ను మిస్టర్ గణేష్ పంపించాడు. నాతో మీకొచ్చిన అవసరమేమిటి?" అడిగాడు రౌడీ మస్తాన్.

"రౌడీ మస్తాన్ నువ్వేనా?" అన్నాడు ఆనంద్, మస్తాన్ వైపు చూస్తూ.

రౌడీ మస్తాన్ ఆరడుగుల ఎత్తుగలిగి, విశాలమైన ఛాతీతో గంభీరంగా వున్నాడు. ముఖంమీద స్ఫోటకపు మచ్చలు, కుడి చెంపమీద కత్తిగాటు వుంది. చేతులు బలంగా యినుపకడ్డీల్లా వున్నాయి. వంకీలు తిరిగిన తల వెంట్రుకలు గంపలా రేగివున్నాయి. మెలితిరిగిన మీసాలు. ఎరుపు రంగు బనీను, గళ్ళ లుంగీ కట్టుకున్నాడు. మెడలో పులిగోర్ల బంగారు నెక్లెస్.

4

రాడీ మస్తాన్ పేరు వింటే మద్రాసు నగరమే గజగజ లాడుతుంది. ఆరితేరిన హంతకుడు కూడాను.

"నేనే మస్తాన్ ని! నావల్ల మీకేం సహాయం కావాలి?"

"టాప్ సీక్రెట్ గా నువ్వో పని చేసిపెట్టాలి. అందుకు నువ్వు డిమాండ్ చేసినంత డబ్బు నేను యివ్వడానికి సిద్ధంగా వున్నాను."

"విషయమేమిటో చెప్పండి!" మట్ట వెలిగించుకుంటూ అడిగాడు మస్తాను.

"మనోరమ అనే యువతిని నువ్వు హత్య చేయాలి!"

"మనోరమ ఎవరు?"

వివరాలు చెప్పాడు ఆనంద్.

"మనోరమ చేసిన నేరమేమిటి?"

"మనోరమ ఈ ప్రపంచంనుండి దూరమైపోవాలి. నీకు ప్రతిఫలం ముట్టాలి. హత్యకు కారణాలు అడక్కు."

"అయితే ఈ పని నేను చెయ్యను."

"కారణం చెప్పకుంటే హత్యలు చెయ్యవా?"

"అది నా అభిమతానికి విరుద్ధమైన పని."

"మిస్టర్ మస్తాన్!_ మనోరమను నేను ప్రేమించాను. ఆమె జగన్మోహన రూపసంపదను స్వంతం చేసుకోవాలని తియ్యని కలలు కన్నాను. ప్రణయ లోకంలో కోరికల మేడలను నిర్మించుకున్నాను. నవయౌవన తేజోరాశియైన మనోరమను నా ప్రణయదేవిగా, హృదయేశ్వరిగా, నా జీవితోద్యానవనంలో పూజాపుష్పంగా చేసుకోవాలని ఆశించాను.

నేను గొప్ప ఐశ్వర్యవంతుడ్నని నీకు తెలును. అనుభ వించడానికి లక్షలున్నాయి.

కాని మనోరమ నేనంటేనే మండిపడుతుంది. నన్ను మరిచిపొమ్మని కఠినంగా హెచ్చరించింది. నిన్న నేను చెయ్యి పట్టుకొన్న నేరానికి చెంపమీద కొట్టి నడి బజారులో నన్ను ఘోరంగా అవమానించింది.

బజారులో నన్ను అవమానించేసరికి నా హృదయం మండిపోయింది. నా ప్రేమ ద్వేషంగా మారిపోయింది. నన్ను ద్వేషించి నా ప్రేమను తృణీకరించి నన్ను అవమానపరచిన మనోరమ నాకు దక్కనప్పుడు—మనోరమను నేను బ్రతికుండగా మరెవ్వరికి దక్కనివ్వను. ఇది నా ప్రతిజ్ఞ!

అందుకోసమే మనోరమను ఈలోకం నుండి యమసదనానికి పంపించేవరకు నా హృదయం శాంతించదు. నాకు విశ్రాంతి లభించదు. ఆ అహంకారి చావాలి!—ఆ పని నీతో చేయించాలని నా ప్రాణమిత్రుడైన గణేష్‌తో నిన్ను పిలిపించాను. కారణం అర్థమైందిగా?"

"అర్థమైంది. అందుకు ప్రతిఫలం ఇరవైఅయిదు వేలు!"

"చాలా తక్కువగా అడిగావు. పని ముగిసిన తర్వాత వచ్చి కలుసుకో? అదనంగా, నా సంతోషానికి బహుమానంగా మరో పదివేలు యిస్తాను."

"చాలా సంతోషం! నాకు మూడురోజులు గడువు కావాలి. డబ్బు మొత్తం యిప్పుడే యిచ్చేయండి."

"డబ్బు తీసుకొని పని చెయ్యకపోతే?"

"మీకు నమ్మకముంటేనే ముందుగా డబ్బు యివ్వండి. లేకుంటే ఈ పనికోసం మరెవరినైనా చూసుకోండి!"

"నీ గురించి నేను చాలా విన్నాను. డబ్బు తీసుకొని హత్య చేయకుండా ఉండాయి స్తే?"

"మస్తాన్ ఏనాడూ అడితప్పినవాడు కాదు."

"కావచ్చు. కాని నేను మొత్తం ముందుగా యివ్వను."

"అయితే ఈ హత్య జరుగదు."

"నీవల్ల జరుగకపోతే నావల్లే జరుగుతుంది. మనోరమను నేనే హత్యచేసి నా కసి తీర్చుకుంటాను."

ఆ మాటకు మస్తాన్ వికటంగా నవ్వాడు.

"మీరా హత్య చెయ్యలేరు."

"నీతో అయ్యే పని నాకు ఎందుకు కాదు."

"నేను జరగనివ్వను."

"నిన్ను పిలిపించి వట్టి చేతులతో పంపించటం నా కిష్టంలేదు. ఈ వెయ్యి తీసుకొని ఈ విషయం యింతటితో మర్చిపో!"

"అక్కర్లేదు. శ్రమపడకుండా మీ బక్షీషులు తీసుకో డానికి ఈ మస్తాన్ డబ్బుకు మొగమాచి లేడు. డబ్బు సంపాదించే మార్గాలు నాకు అనేకం తెలుసు. గుడ్ బై!... శెలవ్." అంటూ మస్తాన్ విసవిసా వెళ్ళాడు.

"ఆనంద్! మస్తాన్ కోపంగా వెళ్ళిపోతున్నాడు. మర్డర్ కాంట్రాక్ట్ కుదరలేదా?" అన్నాడు గణేష్ అప్పుడే అక్కడికి వచ్చి.

"డబ్బు ముందే అడిగాడు. పని జరిగిన తర్వాత యిస్తా నన్నాను. కుదరదని వెళ్ళిపోయాడు రాస్కెల్!" అన్నాడు ఆనంద్.

"ఆనంద్! నీ పనులేమిటో నాకు నచ్చడంలేదు. మనో రమ హత్య విషయం అతనితో కాంట్రాక్ట్ చేసి వదిలేశా వంటే అంతకంటే మూర్ఖత్వమైన పనిలేదు. రౌడీ మస్తాన్ సామాన్యమైన వాడు కాదు. అసాధ్యుడు. మనోరమను హత్యచేసి నీ పీలకమీదికి తెస్తే నీ బాధ ఆ దేవుడుకూడా

తీర్చలేదు. ఆనంద్ మిత్రుడివైనే నీవు నేనిస్తున్న సలహా ఒక్కటే! జరిగిందంతా మరిచిపో! మనోరమ గురించి నువ్వింకేమీ ఆలోచించకు!"

"గణేష్! ప్రాణమిత్రుడివై నా హృదయంలో దావానలాన్ని నువ్వర్థం చేసుకోవడం లేదంటే అది నా దురదృష్టం! డియర్ గణేష్! మనోరమ విషయంలో నాకు నువ్వేమీ సలహాలు యివ్వద్దని కోరుతున్నాను ఎక్స్-క్యూజ్ మీ!—"

గణేష్ యింకేమీ చెప్పలేకపోయాడు.

2

రాత్రి 9 గంటలు దాటింది.

ఆనంద్‌కు నిద్ర రావడంలేదు. అనుక్షణం మనోరమ గురించే ఆలోచిస్తున్నాడు.

టెలిఫోన్ మ్రోగింది. సిగరెట్‌ను ఆష్‌ట్రేలో పడేసి రిసీవర్ అందుకున్నాడు. విసుగ్గా "హలో! ఎవరు?" అని అడిగాడు.

"హల్లో! డియర్ ఆనంద్! నేను మిస్. మనోరమను మాట్లాడుతున్నాను..."

మనోరమ తనకు ఫోన్ చెయ్యటం అతనికి ఆశ్చర్యం వేసింది.

"మిస్. మనోరమా! పిలిస్తే కసరుకొని చెంపదెబ్బ కొట్టావు. నలుగురిలో నన్ను అవమానం చేసి నా హృదయాన్ని క్షోభ పెట్టావు..."

"డియర్ ఆనంద్! నిన్న జరిగిందానికి నేనెంతో చింతిస్తున్నాను. నిన్ను బాధపెట్టినందుకు నేనెంతో కుమిలి

పోతున్నాను. అందుకే క్షమాపణ కోరడానికి వీలు కల్పించుకుని నీకు ఫోన్ చేస్తున్నాను.

ఆనంద్! నన్ను క్షమించు! నువ్వంటే నాకు ప్రేమలేక కాదు. నేను నిన్ను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను. అప్పుడప్పుడు నా వెంటపడవద్దని, పలుకరించవద్దని, కనీసం నా వైపు చూడవద్దని హెచ్చరించడంలో నా ఉద్దేశ్యం - నీవు నన్నెంతగా ప్రేమిస్తున్నావో గ్రహించడానికి మాత్రమే!—

ఆనంద్!—యింట్లో అందరూ సెకండ్ షోకు వెళుతున్నారు. నాకు ఒంట్లో బాగాలేదని నిన్ను కలుసుకునే అవకాశం తీసుకున్నాను ఆనంద్! నీ ప్రియురాలు చేసిన తప్పును క్షమించు? వెంటనే బయలుదేరి వచ్చేయ్! నీ కోసం వాకిలి తెరిచివుంచి నిరీక్షిస్తుంటాను."

ఆనంద్ హృదయం ఆనందంతో పులకించిపోయింది. మనసు ప్రణయ లోకంలో స్వైరవిహారం చేసింది. "డార్లింగ్!... నేను యిప్పుడే రెక్కలు కట్టుకొని నీ ఎదురుగా వాలుతాను." రిసీవర్ క్రేడిల్ చేశాడు.

మనోరమ దివ్యమంగళ సుందర విగ్రహం ఆనంద్ కళ్ళలో నాట్యం చేయసాగింది. నేను ఎంత తొందరపడ్డాను. మనోరమను సరిగా అర్థం చేసుకోలేక ప్రేమను ద్వేషంగా మార్చుకున్నాను. ఆ కోమలి అవమానం చేసిందని డీప్ గా ఫీల్ అయి నా హృదయేశ్వరిని అన్యాయంగా హత్య చేయాలని తీర్మానించుకున్నాను. రౌడీ మస్తాన్ తో మర్డర్ కాంట్రాక్ట్ చేశాను. అదృష్టవంతుడ్ని గనుక కాంట్రాక్ట్ కుదరక రౌడీ మస్తాన్ వెళ్ళిపోయాడు.

ఆనంద్ వెంటనే మనోరమ ఇంటికి బయలుదేరాడు.

మనోరమ మంచంమీద పడుకొని వుంది.

"మనోరమా!—" ఆనంద్ ఆమె పడగ్గదిలో అడుగు పెడుతూ పిలిచాడు.

మనోరమ పలుకలేదు. కుడివైపుకు తిరిగి పడుకొనివుంది. పై కాలు ముడుచుకొని వుండటంవల్ల చీర కుచ్చెళ్లు మోకాళ్ళను ముద్దుపెట్టుకుంటున్నాయి. పిక్కలు పచ్చగా మెరుస్తున్నాయి. ఆమె జడలో తురుముకున్న మల్లెపూల సౌరభం గదిలో గుబాళిస్తోంది.

"మనోరమా! మై స్వీట్ హార్ట్!—" అంటూ ప్రేమోన్మత్తుడై మంచం దగ్గరకి వెళ్ళబోయాడు. కాని—

ఎర్రని రక్తం మంచం క్రిందనుండి కాలవై వస్తోంది. పచ్చి నెత్తురు! ఆ రక్తం చూసేసరికి అతని కళ్ళు తిరిగి నట్లయింది.

"మనోరమా! ...మనూ!!..." అంటూ కంగారుగా దగ్గరికి వెళ్ళాడు.

మనోరమ పలుకలేదు.

ఆమె భుజం పట్టుకొని యిటు త్రిప్పాడు. అంతే!— అదిరిపడ్డాడు ఆనంద్.

మనోరమలో చలనం లేదు. ఆమెను ఎవరో హత్య చేశారు. గుండెలో కత్తి పిడివరకు దిగబడి వుంది.

మనోరమ అప్పుడే హత్య చేయబడినట్లు అనిపించి ఆనాలోచితంగా కత్తిపిడిని పట్టుకొని పైకి లాగి ప్రక్కన పారేశాడు. చెయ్యి పట్టుకొని నాడి చూశాడు. మనోరమ ప్రాణాలు పోయాయి.

అతని ఆనందం పటాపంచలైంది. అనుకున్నదొకటి, జరిగిందొకటి! ఎవరైనా చూస్తే ఆ హత్య తనే చేసినట్లు

భావిస్తారు. అతనిలో కంగారు అధికమైంది. భయంతో అతనికి ముచ్చెమటలు పోశాయి.

ఆనంద్ కు పిచ్చిపట్టినట్లయింది. అక్కడ వుండడం ప్రమాదం అనుకొని ఎలా లోపలికి వచ్చాడో అలాగే తిరిగి వెళ్ళిపోయాడు.

3

ఆనంద్ కు నిద్ర పట్టడంలేదు. అనుక్షణం మనోరమ రూపం అతని కళ్ళముందు సాక్షాత్కరించి అతన్ని కలవర పెట్టసాగింది. మనసు వ్యధాపూరితమైంది.

తను మనోరమ విషయంలో చాలా తొందరగా ఒక నిర్ణయానికి వచ్చి ఆమెను హత్య చేయాలని రౌడీ మస్తాన్ తో సంప్రదించడం చాలా పొరపాటనిపించింది. చేతులు కాలింతరువాత ఆకులు చుట్టుకొని ప్రయోజనం లేదు.

తను చెప్పినందువల్ల మస్తాన్ హత్య చేశాడనుకో డానికి అతను కాంట్రాక్ట్ రిఫ్యూజ్ చేసి వెళ్ళిపోయాడు. తను అతనికి డబ్బు ఇవ్వలేదన్న కోపంతో తనమీద ఆ నేరాన్ని త్రోసి జైలుకు పంపించి కక్ష సాధించాలని చేశాడా?

రాత్రి 1 గంట దాటింది. ఆనంద్ కు కునుకు పట్టలేదు' అతని గది తలుపులు కిర్రుమన్నాయి.

తలెత్తి చూశాడు.

ఎదురుగా రౌడీ మస్తాన్ నిలుచున్నాడు.

అతని రౌద్రరూపం చూసి అదిరిపడి లేచి కూర్చు న్నాడు ఆనంద్.

అతని గుండెలు ఎందుకో భయంతో దడదడలాడ సాగాయి.

"మ...స్తా...న్! నువ్వా?"

"నేను యిక్కడికి ఎందుకొచ్చానని ఆశ్చర్యపడుతున్నావా? ఎలా వచ్చానని అబ్బుర పడుతున్నావా?... నీకీ రాత్రి నిద్ర పట్టదని నాకు తెలుసు. మనోరమ హత్య నిన్ను భయకంపితుడ్ని చేసివుంటుందని నేనూహించాను. ప్రియురాలి మరణం నిన్ను దుఃఖసంద్రంలో ముంచడం లేదు. ఆమె హత్య జరిగిన సమయం నువ్వక్కడికి ఎందుకు వెళ్ళావా అని భయపడుతున్నావ్. ఆనంద్!—రౌడీ మస్తాన్ ఎలాంటి మనిషో అర్థమైందా?"

"మనోరమను హత్యచేసి పారితోషికం తీసుకుపోవడానికి వచ్చావా!"

"హత్యకు పారితోషికం!" అతను వికటంగా నవ్వాడు. "మనోరమను హత్యచేస్తే నేను అడిగిన ఇరవైఅయిదు వేలు కాక అదనంగా పదివేలు యిస్తానన్నావ్. నీ దురదృష్టానికో, నా మంచికో డబ్బు యివ్వడానికి నిరాకరించావ్. ఈ మస్తానుని అవమానించి కోపం తెప్పించడం—కొరివితో తల గోక్కోవడమే అవుతుందని నీకు తెలియదు.

"ఆనంద్!—నేనెందుకు వచ్చానో చెబుతాను విను.

"మనోరమను నేనే హత్యచేసాను. ఎందుకు తెలుసా? మనోరమను నేనూ ప్రేమించాను. నా ప్రేమను నిరాకరించిన మనోరమను ఈ లోకంనుండి తప్పించడం మొదటి కారణం. ఆమెను హత్యచేసి, ఆ హత్యను నువ్వే చేశావని ఎలిబీలు సృష్టించి నిన్ను హంతకుడ్ని చేయాలని రెండవ కారణం.

"కాని, నువ్వు హంతకుడివిగా ప్రపంచం ముందు, పోలీసులముందు నేరస్థుడిగా నిలువకుండా నేను చేస్తాను.

వెంటనే ఒక లక్షరూపాయలు యిచ్చేయ్! అన్నీ ఏర్పాట్లు చేస్తాను."

ఆనంద్ నివ్వెరబోయాడు.

"లక్షరూపాయలు నీకెందుకివ్వాలి!"

"నీ రహస్యం దాచినందుకు."

"నేను మనోరమను హత్య చెయ్యలేదు. మనోరమను హత్య చేసిన హంతకుడివి నువ్వు. నువ్వే ఆ హత్యను చేశావని యిప్పుడే నిన్ను పోలీసులకు పట్టివ్వగలను. ఆ రిస్క్ నేను తీసుకోదలచలేదు. మర్యాదగా వెళ్ళు యిక్కడ్నించి."

"ఆనంద్!_" గది ప్రతిధ్వనించేలా అరిచాడు మస్తాన్. అతని నేత్రాలు కోపంతో చింతనిప్పులే అయ్యాయి. ఉద్రేకంతో ఒక్క దూకులో వచ్చి ఆనంద్ ముందు నిలుచున్నాడు.

"మర్యాద అనే పదానికి నీకు అర్థం తెలియదు. మర్యాదస్తులు ఎన్నటికీ నాలాంటి వాళ్ళతో మర్డర్ కాంట్రాక్ట్ చెయ్యరు. మర్యాద గురించి తర్వాత ఆలోచిద్దాం. ఇప్పుడు నాలో ఆగ్రహం తెప్పించినందుకు శిక్ష ఏమిటో తెలుసా? లక్షరూపాయలు. మొత్తం రెండు లక్షలకు ఒక పైసా తక్కువైనా తీసుకోను. లేకుంటే?—"

"లేకుంటే?"

"ఈ ఉద్రేకంలో నిన్ను గొంతు పిసికి చంపేసే శక్తి నాకుంది. నిన్ను చంపడంవల్ల నేను హంతకుడిగా పోలీసులకు చిక్కుతాననే భయం లేదు. కాని, నాకు రెండు లక్షలు నష్టమవుతుంది. నేను యింతా చేసింది డబ్బు కోసమే?"

"రెండులక్షలు కాదు; ఒక్క నయాపైసా నీకివ్వను. వెళ్ళు యిక్కడ్నించి!"

"నువ్వు నాకు యివ్వకపోయినా నాకు బాధలేదు. వెళ్ళేముందు నేను దాచిన రహస్యం ఏమిటో చెప్పి వెళ్తాను. తర్వాత ఈ రౌడీ మస్తాన్ ఎక్కడున్నాడోనని నన్ను వెతుక్కుంటూ నువ్వే వస్తావు."

"నీ దగ్గర నేనింకెప్పుడూ ఎటువంటి పరిస్థితిల్లోనూ రావడానికి ప్రయత్నించను. మనోరమను నేను హత్య చేయలేదు. ఆ హత్య గురించి భయపడవలసిన అవసరం నాకెంత మాత్రమూ లేదు. నేను మనోరమ యింటికి వెళ్ళి వచ్చానని ఆ హత్య నేనే చేసివుంటానని పోలీసులకు చెబుతావు. నేరం చేయని వాడు ఎవరికీ భయపడడు.

"ఆనంద్ అసలు విషయం తెలుసుకోక ముందే తొందరపడి మాట్లాడుతున్నావ్. ముందు ఈ పాకెట్ టేప్ రికార్డ్ ఆన్ చేస్తాను విను" అంటూ జేబులోంచి ఒక చిన్న టేప్ రికార్డర్‌ను బయటికి తీసి స్విచ్ నొక్కాడు అందులో___

'మస్తాన్ ఏనాడూ ఆడి తప్పినవాడు కాదు' అది మస్తాన్ కంఠస్వరం.

'కావచ్చు. కాని, నేను మొత్తం ముందుగా యివ్వను' ఆనంద్ స్వరం.

'అయితే ఈ హత్య జరగదు.'

'నీవల్ల జరక్కంటే నావల్లే జరుగుతుంది. మనోరమను నేనే హత్యచేసి నాకసి తీర్చుకుంటాను.'

టేప్ రికార్డర్ ఆఫ్ చేశాడు.

కంగారు పడిపోయాడు ఆనంద్.

"మిస్టర్! ఆనంద్! నీ భవిష్యత్తు నాశనం కావడానికి ఈ నాలుగు మాటలు చాలు. మనోరమను నేనే హత్య చేశాను. నేనే ఆ హత్య చేశానని పోలీసులు ఆధారాలు సంపాదించలేరు. మనోరమ గుండెలో దింపిన కత్తి పిడి మీద నా వ్రేలిముద్రలను శుభ్రంగా తుడిచేశాను. ఇప్పుడా కత్తి హత్యా ప్రదేశంలో పోలీసులకు దొరికింది. ఆ కత్తి పిడిమీద పోలీసులకు నీ వేలిముద్రలు దొరుకుతాయి.

నువ్వు హంతకుడివని ఋజువు కావడానికి వేరే సాక్ష్యం అక్కర్లేదు. ఈ టేప్... వేలిముద్రలు నిన్ను ఉరికంబం ఎక్కిస్తాయనడంలో సందేహంలేదు. నువ్వు నన్ను మనోరమను హత్య చెయ్యమని పంపించినట్లు నీ ప్రియమిత్రుడు గణేష్ సాక్ష్యం యివ్వగలడు.

"ఆనంద్! యిప్పుడు పోలీసులు మనోరమ యింటివద్ద మర్డర్ రిపోర్ట్ తయారుచేస్తున్నారు. హంతకుడి ఆచూకీ వారికి తెలియదు. నువ్వు మనోరమను హత్యచేసి ఎవరికీ కనబడకుండా పారిపోయివచ్చావని నేను వెళ్ళి ఫోన్ చేస్తాను. వెంటనే పోలీసులు వచ్చి నిన్ను అరెస్ట్ చేస్తారు. నీ గౌరవం, పరువు-మర్యాదలు మట్టిపాలవుతాయి. ఆల్ రైట్! నేను వెళ్ళొస్తాను" రౌడీ మస్తాన్ వెనక్కి తిరిగాడు.

ఆనంద్ కాళ్ళక్రింద నేల పాతాళానికి జారిపోతున్నట్లయింది.

భయాందోళనలతో ఒణికిపోయాడు.

"మస్తాన్!—అంతపని చెయ్యకు. నీకు రెండులక్షలు యిస్తాను. నా గురించి పోలీసులకు తెలుపకు. ఆ టేప్ నాకు యిచ్చెయ్!"

"ఇస్తాను. రెండు లక్షలు!...

"బ్యాంక్ చెక్ వ్రాసి యిస్తాను."

"ఆ పిచ్చివేషాలు కట్టిపెట్టు. నాకు కాష్ కావాలి."

"అంత డబ్బు నాదగ్గర లేదు. ఒక్కరోజు గడువు చాలు బ్యాంక్‌నుండి డ్రాచేసి రేపు యిస్తాను."

"అయితే రేపే నిన్ను కలుస్తాను."

"అలాగే!"

"కాని ఒక్కమాట జ్ఞాపకముంచుకో! నా గురించి పోలీసులకుగాని, డిటెక్టివ్‌లకుగాని తెలియపరచి సహాయం అర్థించావంటే నీకు నీవై ఆపదలను కొని తెచ్చుకొన్న వాడివి అవుతావు. నా కోసం పోలీసులు అన్వేషిస్తున్నారనిగాని, డిటెక్టివ్‌లు పరిశోధిస్తున్నారనిగాని తెలిసిందంటే నిన్ను నిర్దాక్షిణ్యంగా ఖైమా చేస్తాను."

"అలా మూర్ఖంగా ప్రవర్తించి నా పీకలమీదికి తెచ్చుకోను. నీకు డబ్బు ముఖ్యం. నాకు ఆ లేవ్ ముఖ్యం."

"దట్స్ ఆర్ రైట్! రేపు రాత్రి 12 గంటలకు నేనే వచ్చి యిక్కడ నిన్ను కలుసుకుంటాను. కాష్ రెడీగా వుంచు" అని రౌడీ మస్తాన్ అక్కడ్నించి వెళ్ళిపోయాడు.

4

"నా పేరు సుమతి. అజంతా యిండస్ట్రియల్ ఎస్టేట్ ప్రొప్రైటర్ ఆనంద్ భార్యను" అంది మిసెస్ సుమతి కన్నీళ్ళు తుడుచుకుంటూ.

ఇన్‌స్పెక్టర్ మనోహర్, సుమతి ముఖంకేసి చూశాడు. సుమతి—ముఖం నిండా స్ఫోటకపు మచ్చలున్నాయి. అందవిహీనంగా కన్పిస్తోంది. సన్నగా, పొడుగ్గావుంది.

నూలు బట్టలు ధరించింది. శరీరంమీద బంగారు ఆభరణా లేవీ లేవు. ఒక ఐశ్వర్యవంతుని భార్య. మరీ సాధారణ స్త్రీగా కనిపించడం మనోహర్‌కు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది.

"కూర్చోండి! మీ రెందుకు వచ్చారో చెప్పండి!" అన్నాడు మనోహర్.

"మీరు నా భర్తను కాపాడాలి."

"మీ భర్తకు వచ్చిన ఆపద ఏమిటి?"

"రౌడీ మస్తాన్ నా భర్తను బెదిరించి రెండు లక్షలు యివ్వమని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు."

"ఏ విషయం గురించి?"

"మిస్ మనోరమ హత్య గురించి."

మనోహర్ ఆశ్చర్యచకితుడయ్యాడు. ఆసక్తిగా ముందుకు వంగి సుమతికేసి చూస్తూ "మిస్ మనోరమ హత్యగురించి రౌడీ మస్తాన్ బ్లాక్ మెయిల్ చేయడమేమిటి? ఒక హత్యకేసులో అతనికి సంబంధం వుందని తెలిసి నిన్న మధ్యాహ్నం నేను అరెస్ట్ చేశాను! రౌడీ మస్తాన్ యిప్పుడు నా కస్టడీలోనే వున్నాడు. జరిగిందేమిటో అంతా వివరంగా చెప్పండి!" అన్నాడు మనోహర్ సిగరెట్ వెలిగించుకుంటూ.

"అజంతా ఇండస్ట్రియల్ ఎస్టేట్ మేనేజరు పరంధామయ్య కూతుర్ని నేను. ఆనంద్—నా సౌందర్యానికి ముగ్ధుడై నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. నా దురదృష్టంవల్ల రెండు సంవత్సరాలక్రితం నాకు స్ఫోటకం పోసింది. ముఖంనిండా నల్లని మచ్చలు ఏర్పడి నన్ను అంద విహీనను చేశాయి.

‘‘నా రూపం మారిపోవడంతో నా భర్త హృదయం-మనసు మారిపోయాయి. నన్ను అసహ్యించుకొని నన్ను అంటరానిదానిగా చేసి నాకు దూరంగా వుండసాగాడు. నాతో మాట్లాడ్డం మానివేశాడు. నా పడగ్గది వేరు చేశాడు. నావైపు కన్నెత్తి చూడ్డం మానివేశాడు. కట్టుకున్న భార్యను గనుక నాకు ఏ లోటు రాకుండా పోషిస్తున్నాడు.

‘‘అప్పట్నుంచి ఆనంద్ స్త్రీ లోలుడుగా మారిపోయాడు. మిస్. మనోరమను ప్రేమించాడు. మనోరమ అందం ఆయనను పిచ్చివాడ్ని చేసింది. కాని, మనోరమ ఆనంద్ ను ప్రేమించలేదు. అతని ప్రేమను తృణీకరించింది. ఒకనాడు ఆనంద్ సాహసించి మనోరమ చెయ్యి పట్టుకున్నాడట. ఫలితం మనోరమ మా వారి చెంప ఛెళ్ మనిపించింది.

‘‘దాంతో తనకు దక్కని మనోరమ మరెవ్వరికీ దక్కకూడదని, ఆమె చేసిన అవమానానికి ప్రతీకారంగా రౌడీ మస్తాన్ తో హత్య చేయించదలిచాడు. ఆనంద్ ఫ్రెండ్ గణేష్ రౌడీ మస్తాన్ ను పిలుచుకు వచ్చాడు. మర్డర్ కాంట్రాక్ట్ కుదరలేదు. నీతో కాకుంటే నేనే మనోరమను హత్య చేస్తానని ఆనంద్ చెప్పిన మాటలను రౌడీ మస్తాన్ టేప్ రికార్డ్ చేశాడు.

‘‘ఆ రాత్రే మనోరమ నా భర్తను యింటికి రమ్మని ఫోన్ చేసింది. అవమానం చేసినందుకు క్షమాపణ కోరింది.

‘‘ఆమె రమ్మని ఫోన్ చెయ్యగానే మనోరమ యింటికి వెళ్ళారు. కాని, మనోరమను రౌడీ మస్తాన్ హత్యచేసి పారిపోయాడు. కత్తిమీద వ్రేలిముద్రలను శుభ్రంగా

లియని ఆనంద్ ఆమె గుండె
రేశాడు. ప్రాణముందేమో
రణించిందని తెలిసి కంగా

ా!— ఆనంద్ వచ్చి పడు
మస్తాన్ ఆనంద్ దగ్గరికి
హత్య చేశానని చెప్పి ఆ
వు చెయ్యడానికి-క త్తిమీది
హత్య చేస్తానని చెప్పిన
—టేప్ రికార్డర్ ఆన్ చేసి

లినట్లయింది. ఆ రహస్యం
క్షలు యివ్వమని కోరాడు

అంత శాప్ లేక ఈ రోజు
ోరాడు."

చెయ్యాలో అర్థంగాక
గాథ, ఆ వేదన నేను చూడ
న్ను ప్రేమించి ఆదరించక
బాంధవ్యాలు ఉంచుకోక
అతని క్షేమం కోరడం
గోసం ఆనంద్ కు తెలియ
తో చెప్పి నా భర్తను
అని చెప్పడం ముగించింది

ంతకు దెవడో అంతుచిక్క—

లేదు మనోహర్‌కు. కత్తిమీద వేలిముద్రలు ఎవరివో అనుకున్నాడు. అనుమానించదగ్గ మనుషులెవరూ లేరు. అలాంటి తరుణంలో సుమతి మనోరమ హత్య గురించి చెప్పగానే మనోహర్‌కు ఆశ్చర్యంతోబాటు కుతూహలం కలిగింది.

"మిసెస్ సుమతీ!—మీ భర్త మీతో మాట్లాడ్డం లేదన్నారు. ఈ చరిత్రంతా మీకెలా తెలిసింది?"

"రాడీ మస్తాన్-మావారి మధ్య జరిగిన సంభాషణంతా నేను చాటుగా వుండి విన్నాను."

"సరే—ఆ విషయం గురించి మీరేమీ దిగులు పెట్టుకోకండి. నేను అసలు హంతకుడ్ని పట్టుకోడానికి ప్రయత్నిస్తాను. మీరిక యింటికి వెళ్ళి నిశ్చింతగా వుండండి!"

"చాలా థ్యాంక్స్!" అంటూ సుమతి వెళ్ళిపోయింది.

5

"హంతకుడ్ని పట్టుకోడానికి మాకు సరియైన ఆధారాలు లభించలేదు. కత్తిమీద వేలిముద్రలు దొరికాయి. కాని, ఆ వేలిముద్రలెవరివో తెలుసుకుంటే హంతకుడ్ని పట్టుకోవచ్చు! మీకు యెవరిమీదైనా అనుమానముంటే భయపడకుండా చెప్పండి!" అని అడిగాడు ఇన్‌స్పెక్టర్ మనోహర్ మనోరమ తండ్రి శివరామయ్యను.

"నాకు యెవరిమీదా అనుమానం లేదు."

"హత్యకు కారణం?"

"తెలియదు. మీరే తెల్సుకోవాలి."

"మీ కూతురు హత్య కాబడిన రాత్రి మీరెక్కడ వున్నారు?"

"సెకండ్ షోకు వెళ్ళాను."

అంతలో ఓ అందమైన యువతి అక్కడికి వచ్చింది.
ఆ యువతిని చూసి ఆశ్చర్య చకితుడయ్యాడు మనోహర్. ఆ యువతి అంతా మనోరమలాగే వుంది. యెవరైనా మనోరమ హత్య కాబడలేదని ఆమె మనోరమ అని పొరబడ్డంలో సందేహం ఉండదు.

"నా కూతురు మంగళ. మనోరమ, మంగళ కవల పిల్లలు! మనోరమ పెద్దది" అని పరిచయం చేశాడు శివ రామయ్య.

"ఐ.సీ! చనిపోయిన మనోరమ బ్రతికొచ్చిందా అని పించింది నాకు. మంగళను చూస్తే మనోరమ హత్య కాబడ లేదనిపిస్తుందెవరికైనా. శివరామయ్యగారూ!_నేను నిన్న ఇక్కడికి వచ్చినప్పుడు మంగళ కనిపించలేదు. ఇంట్లో మనోరమ, మీరు తప్ప యెవ్వరూ లేరని నాతో చెప్పారు. మంగళ గురించి నాతో ఎందుకు చెప్పలేదు?"
"మంగళ నా దగ్గర లేదు, అరక్కోణంలో నా తమ్ముడు శివరామయ్య ఉన్నాడు. వాడికి పిల్లలు లేరు. అయిదేళ్ళ వయసులో మంగళను తీసుకువెళ్ళి పెంచు కుంటున్నాడు."

మంగళ కళ్ళల్లోంచి కన్నీళ్ళు కారుతున్నాయి.
"ఇన్‌స్పెక్టర్ గారూ! మా అక్కను యెవరో దారు ణంగా హత్యచేశారు. హంతకుణ్ణి పట్టుకుని ఉరికంబ మెక్కించాలి మీరు" అంది మంగళ గాద్గదికమైన స్వరంతో.

"నేను ఆ ప్రయత్నంలోనే ఉన్నానమ్మా. మీ అక్క హత్యకు కారణం మీరైనా ఊహించి చెప్పగలరా?"
"నేను ఊర్లో లేను. నాకేమి తెలియదు."
ఆనంద్ గురించి ఏమి చెప్పలేదు మనోహర్. ఆలోచిస్తూ

యింటి బయటికి వచ్చాడు. నిలబడి చూశాడు. శివరామయ్య ఇంటి ఎదురుగా ఓ వేపచెట్టు వుంది. ఆ చెట్టుక్రింద ఒక వృద్ధుడు కూర్చుని పాతకోటుకు అతుకులు కుట్టుతున్నాడు. చెట్టుకు ఆనుకొని పాత గుడ్డలు వుంచిన గోనెసంచి దాని ప్రక్కన మట్టికుండ, సిల్వర్ పళ్లెంవుంది.

శివరామయ్యకూడా బయటికి వచ్చి నిలుచున్నాడు. తండ్రివెంట మంగళ వచ్చింది. "శివరామయ్యగారూ! ఆ చెట్టుక్రిందవున్న ఆ వృద్ధుడు ఎవడు?" అని అడిగాడు సిగరెట్ వెలిగించుకుంటూ.

"ఎవరో ముష్టివాడు. పగలంతా ఎక్కడెక్కడో అడుక్కుంటూ రాత్రయ్యేసరికి ఆ చెట్టుక్రింద చేరతాడు. ఆ చెట్టుక్రింద రాత్రంతా నిద్రపోయి ఉదయమే భుజానికి జోలె తగిలించుకొని భిక్షాటనకు బయలుదేరతాడు. ఆగోనె సంచి, మట్టికుండ అక్కడే వుంటుంది."

"అతను ఆ చెట్టుక్రింద వుండబట్టి ఎన్ని రోజులైంది?"

"నాలుగైదు నెలలు కావస్తోంది."

"మరి ఈ రోజు భిక్షాటనకు వెళ్ళలేదేం?"

"ఒకొక్కసారి వెళ్లడు. ప్రొద్దుగ్రుంకిన తర్వాత ఆ కుండలో యిన్ని గింజలువేసి అన్నం ఉడుకబెట్టుకుని తిని అక్కడే పడుకుంటాడు."

మనోహర్ యింకేమీ అడుగలేదు. గేటు తెరుచుకొని బయటికి వచ్చాడు. నేరుగా వృద్ధుని దగ్గర వచ్చి నిలబడ్డాడు.

బూట్ల శబ్దం విని తలెత్తి చూశాడు వృద్ధుడు. అతనెదురుగా నిలుచున్నది పోలీసు ఇన్స్పెక్టర్ అని గ్రహిం

చాడు. కట్టుతున్న కోటును ప్రక్కన పడేసి దిగ్గునలేచి నిలుచున్నాడు. ఇన్స్పెక్టర్ తన దగ్గరికి ఎందుకొచ్చాడో నని భయపడుతూ చూడసాగాడు ఏమీ అర్థం కాక.

"నేనేం తప్పు చేయలేదు బాబూ!"

"నువ్వు తప్పు చేశావని ఎవరన్నారు? నీ పేరేమిటి?"

"మద్దయ్య."

"ఈ చెట్టుక్రింద నువ్వెన్ని రోజుల నుంచి నివాస ముంటున్నావ్?"

"నాలుగైదు మాసాలు కావస్తుంది బాబూ?"

"రాత్రిళ్ళు నువ్వు యిక్కడే పడుకుంటావా?"

"పడుకుంటాను బాబూ! కాని, చలికి, ఈగల బాధకు సరిగా నిద్రపట్టదు."

"నిన్న రాత్రి ఈ యింట్లో మనోరమ అనే అమ్మాయి హత్య కాబడింది."

"అవును బాబూ! ఆ అమ్మాయిగారు చాలా మంచిది. బయటికి వెళుతూ అప్పుడప్పుడు నాకు చిల్లర డబ్బులు యిచ్చిపోతుండేది. మంచివాళ్ళకు చావు త్వరగా వస్తుం దంటారు. అందుకే నేమో ననిపించింది బాబూ! నిజంగా నేను ఏడ్చాను బాబూ!"

"నిన్న రాత్రి 12 గంటల సమయంలో శివరామయ్య యింట్లోకి యెవరైనా వెళ్ళడంగాని, యింట్లోంచి బయటికి పరుగెత్తి వెళ్ళడంగాని చూశావా?"

"చూశాను... లేదు. నేను ఎవరినీ చూడలేదు" అన్నాడు కంగారుగా.

"మనోరమ మంచితనం గురించి చెప్పిన వాడివి ఆమె చావుకు కారణమెవరో చెప్పడం నీ ధర్మం. నిజం

చెప్పడంవల్ల నీకు వచ్చే ఆపద ఏమీలేదు. నిజం చెప్ప కుంటే నిన్ను తీసుకెళ్ళి జైల్లో వేస్తాను."

"బా...బూ!?—" కంగారుగా అన్నాడు మద్దయ్య. "అంతపని చెయ్యకండి. నేను నిజమే చెబుతాను బాబూ మొదట యెవరో స్త్రీ—కళ్ళకు నల్లని గంతలు కట్టుకుని వచ్చి యింట్లోకి వెళ్ళింది, ఆమె యెవరో నాకు తెలియదు. నల్లని చీర కట్టుకుంది. అదేరంగు జాకెట్ వేసుకుంది. యింట్లోకి వెళ్ళి పదిహేను నిమిషాల్లో కంగారుగా బయ టికి తిరిగివచ్చింది. ఆమె తిరిగి వచ్చేసరికి ఒక టాక్సీ రోడ్ మీద రెడీగా నిలబడుంది. ఆమె నేరుగా వెళ్ళి టాక్సీ ఎక్కి కూర్చుంది. టాక్సీ డ్రైవరు ఆమెతో ఏమీ మాట్లాడకుండా స్టార్ట్ చేసుకుపోయాడు బాబూ!"

"నల్లని బట్టలు ధరించిన మనిషి స్త్రీ—అయ్యుంటుం దని నువ్వెలా గుర్తించావ్? నల్లటి డ్రస్ వేసుకుని మగాడే వచ్చాడేమో?"

"మగవాళ్ళు చీరకట్టుకొని జాకెట్ వేసుకోరు కదా బాబూ!"

"మనోరమ వేసిన చావుకేక నీకు వినిపించి వుండా లిగా?"

"లేదు బాబూ! నాకు కేకలేవీ విన్పించలేదు."

"టాక్సీ నెంబరు చూశావా?"

"నంబరు చెప్పలేను బాబూ!"

"సరే తర్వాత నువ్వేం చూశావో చెప్పు!"

"అరగంట తర్వాత నల్లని సూటు వేసుకున్న మనిషి వచ్చాడు. గేటు త్రోసుకొని నేరుగా యింట్లోకి వెళ్ళాడు. వెళ్ళేటప్పుడు మనిషి బాగా హుషారుగా కనిపించాడు.

పదినిముషాల్లో కంగారుగా బయటికి పరిగెత్తుకొచ్చాడు. అతని ముఖంమీద మునుపటి సంతోషం లేదు.''

అతను ఆనంద్ అయివుంటాడని భావించాడు మనోహర్.

''అతను కారులో వచ్చాడా?''

''అవును బాబూ! ఎర్రరంగు కారు. ఈ చెట్టుక్రిందే వుంచాడు. ఇంట్లోంచి వచ్చి కారు దగ్గరికి వచ్చాడు. నేను మేలుకొని ఉన్నానేమో వంగి నా ముఖంలోకి చూశాడు. అతను కారు దగ్గరికి వస్తున్నప్పుడే నేను మేలుకొని తనను చూసినట్లు అతను గమనిస్తే ఏం చేస్తాడోనన్న భయంతో కళ్ళకు చెయ్యి అడ్డం వుంచుకొని పడుకున్నాను. భగవంతుడు రక్షించాడు. నన్ను ఎవరూ చూడలేదు. అనుకుంటూ కారెక్కి వెళ్ళిపోయాడు బాబూ!''

మద్దయ్య చెప్పిన మాటలను బట్టి మనోరమను హత్య చేసింది ఒక స్త్రీ అయ్యుంటుందనే నిర్ధారణకు వచ్చాడు మనోహర్. మరి రౌడీ మస్తాన్ హత్యచేశానని చెప్పినట్లు సుమతి ఎందుకు చెప్పింది?

శివరామయ్య వచ్చాడు అక్కడికి.

''ఈ ముసలాడు ఏమైనా చెప్పాడా యిన్‌స్పెక్టర్ గారూ?''

''అతను నిద్రపోయాడట. తనకేమీ తెలియదంటున్నాడు.''

''ఏరా! నిజంగా నీకేమీ తెలియదా?'' శివరామయ్య అడిగాడు.

తను చెప్పిన వివరాలు ఎందుకు శివరామయ్యకు తెలియకూడదని యిన్‌స్పెక్టర్ అలా చెప్పాడని అర్థంచేసుకున్న మద్దయ్య—

"నాకేమీ తెలియదు బాబూ నేను నిద్రపోయాను. నాకేదైనా తెలిసివుంటే మీతో చెప్పనా బాబూ?" అన్నాడు ఎంతో వినయంగా మద్దయ్య.

6

ఇన్‌స్పెక్టర్ మనోహర్ శివరామయ్య యింటినుండి మోటర్‌బైక్ మీద బయలుదేరి ఆనంద్ బంగళాకు వచ్చాడు. ఆనంద్ యింట్లో లేడని తెలిసుకొని తిరిగి స్టేషన్‌కు బయలుదేరబోయాడు.

అప్పుడే బయట ఒక ఎర్రరంగు కారువచ్చి పోర్టికోలో ఆగింది.

ఆనంద్ కారు దిగి బంగళాలోకి ప్రవేశించబోయేసరికి అక్కడ ఎదురుపడ్డ ఇన్‌స్పెక్టర్ మనోహర్‌ను చూసి కాస్త కంగారుపడ్డాడు.

"ఇన్‌స్పెక్టర్! మీరు ఎవరికోసం యిక్కడ వెయిట్ చేస్తున్నారు" కంగారును కప్పిపుచ్చుకుంటూ కాస్త ధైర్యం తెచ్చుకొని అడిగాడు—మనోహర్‌కేసి ఆశ్చర్యంగా చూస్తూ.

"నేను మీకోసమే వచ్చాను. నేను ఎందుకు వచ్చానో చెబుతాను. ముందు నా ప్రశ్నకి సమాధానం చెప్పండి! మీరు యిప్పుడు ఎక్కడ్నించి వస్తున్నారు?"

"ఎస్టేట్ నుండి వస్తున్నాను."

"కాదు. మీరు బాంక్ నుండి వస్తున్నారు. బాంక్ నుండి రెండు లక్షలు డ్రాచేసి తెస్తున్నారు. మీచేతులో నున్న బ్రీఫ్ కేసులో రెండులక్షలుంది. అవునా?"

ప్రక్కలో బాంబు ప్రేలినట్లు అదిరిపడ్డాడు ఆనంద్.

"ఈ విషయం మీకెలా తెలుసు?"

"నేను క్రైం బ్రాంచ్ యిన్‌స్పెక్టర్‌ని. మీలాంటి వారు మా దృష్టిపథం నుండి తప్పించుకోలేరు. నాకా విషయం యెలా తెలుసన్న విషయం అప్రస్తుతం. మీరు రెండు లక్షలు ఎందుకు కాష్ చేసి తెచ్చారు?"

"మా ఎస్టేట్ వర్కర్స్‌కి జీతాలు యివ్వాలి."

"ఈరోజు ఫస్టు తారీఖు కాదు—జీతాలు యివ్వటానికి. ఈ దినం తేదీ 23. 23వ తేదీని మీరు ఎస్టేట్ వర్కర్స్‌కు జీతాలిస్తారా?"

"ఫెస్టివల్ అడ్వాన్సు అడిగారు వర్కర్లు."

"అబద్ధమాడితే అతికినట్లుండాలి. మరో నెలదాకా ఏ ఫెస్టివల్స్ లేవు. అబద్ధాలు విడిచిపెట్టి అంత డబ్బు ఎందుకు కాష్ చేశారో చెప్పండి!"

ఆనంద్ వెంటనే సమాధానం యివ్వలేదు.

"మిస్టర్ ఆనంద్! మీరంత డబ్బు ఎందుకు తెచ్చారో నాకు తెలుసు. రెండు లక్షలు కాదు; రెండు కోట్లు మీరు ఖర్చుపెట్టినా 'నేను నిర్దోషిని!'—అన్న ధీమాతో మీరు బ్రతకలేరు. నేరపరిశోధకుల చేతులు చాలా పొడవైనవి, దోషులు ఎక్కడ ఏ రూపంలో దాగినా వెదలి పట్టుకుంటా యని మీకు తెలియదు కాబోలు."

"మీ మాటలు నాకేమీ అర్థం కావడంలేదు."

"నా ముందు మీ నటనాచాతుర్యం రాణించదు. మిస్. మనోరమను హత్యచేసిన నేరానికి మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాను. ఇదిగో! అరెస్ట్ వారంట్!"

ఆనంద్ నెత్తిమీద ఉరుములేని పిడుగు పడినట్లయింది.

"ఇన్‌స్పెక్టర్ గారూ! నేను ఇప్పుడు ఏం చెప్పినా

మీరు వినరని నాకు తెలుసు. హత్యాయుధం మీద నా వేలి ముద్రలు మీకు లభించవచ్చు. కాని, నేను మనోరమను హత్యచేయలేదు. నేను వెళ్ళే సరికి మనోరమను ఎవరో హత్యచేసిపోయారు. మనోరమ గుండెలో కత్తి పిడివరకు దిగబడి నాకు కనబడింది. నేనా ఘోరదృశ్యాన్ని చూడ లేకపోయాను. మనోరమ ప్రాణాలు పోయాయని తెలిసి యుంటే ఆ కత్తిని ముట్టుకునే వాడిని కాదు."

"మిస్టర్ ఆనంద్!_మీ మిసెస్‌తో నేను మాట్లాడాలి' పిలిపించండి."

"అలాగే!__అప్పన్నా! అప్పన్నా!"

"ఏమిటి బాబూ!" అప్పన్న వచ్చి అడిగాడు.

"సుమతిని యిన్‌స్పెక్టర్ గారు పిలుస్తున్నారని పిలు చుకురా?"

"అమ్మగారు యింట్లో లేరు బాబూ!"

"ఎక్కడికి వెళ్ళింది?" కోపంగా అడిగాడు ఆనంద్'

"మీరు ఉదయం 10 గంటలకు బాంక్‌కు వెళ్ళగానే అమ్మగారు టాక్సీలో ఎక్కడికో వెళ్ళారు. ఇంతవరకూ రాలేదు బాబూ!"

టైం చూశాడు ఆనంద్. ఆరు గంటలు కావస్తోంది.

"ఎన్నడూ బయటికి వెళ్ళని సుమతి ఈ రోజు యింత సేపు ఎక్కడికి వెళ్ళింది. ఎక్కడికి వెళ్ళిందో నీతో చెప్ప లేదా?"

"ఎవరో స్నేహితురాలు ఫోన్ చేసిందట. అర్జంటుగా వెళ్ళి వెంటనే తిరిగి వస్తానని చెప్పి వెళ్ళారు బాబూ!"

అంతలో డ్రాయింగ్ రూంలోని టెలిఫోన్ మ్రోగింది.

"బాబూ!__ఫోన్ కాల్!" అన్నాడు అప్పన్న.

"ఇన్‌స్పెక్టర్ ప్లీజ్...వన్ మినిట్!..." అంటూ ఆనంద్ డ్రాయింగ్ రూంలోకి వెళ్ళి రిసీవర్ ఎత్తి "హాలో!...ఆనంద్ హియర్ ... మీ రెవరు?" అని అడిగాడు.

"మిస్టర్ ఆనంద్! రెండు లక్షల విషయం ఏం చేశావ్?"

"నా గుట్టు పోలీసులకు తెలిసింది. నువ్వు చాలా తొందర పడ్డావు. నా గుట్టు బయట వేశాక నీకు నేను డబ్బు ఎందుకివ్వాలి?...నా అదృష్టం ఎలా రాసివుందో అలాగే జరుగుతుంది. నేను డబ్బు యివ్వను."

"ఫూల్! తొందరపడింది నీ విషయం బయట వేసింది నేను కాదురా సన్నాసీ! నీ అర్ధాంగి సుమతి."

"సుమతి అంత పని చేస్తుందంటే నేను నమ్మను. సుమతి అలా ఎందుకు చేస్తుంది?"

"ప్రపంచంలో సుమతికంటే మించిన సౌందర్యవతి లేదని ప్రేమించి పెళ్ళి చేసుకున్నావు. దాని కర్మకాలి దానికి అమ్మవారుపోసి అందం వికృతమైంది. ఆ వికృత స్వరూపిణిని నువ్వు తృణీకరించావ్. ఆ అనాకారితో మాట్లాడడంమాని పరాయి ఆడాళ్ళకోసం ప్రాకులాడావు. ఆమె అందం చెడినా యవ్వనం కరిగిపోలేదు. కోరిక లను చంపుకొని ఏ స్త్రీ ఎన్నాళ్ళు సహిస్తుంది? అందు కోసమే — నిన్ను ఎదురుగా వుంచుకొని గుటకలు మింగుతూ జీవితం అడవిగాచిన వెన్నెల చేసుకోవడం కంటే—నిన్ను తన చూపుకు అందనంత దూరంలో పంపించెయ్యాలనే అభిప్రాయంతో నీ గుట్టు పోలీసులకు తెలియజేసింది. అండర్‌స్టాండ్ మిస్టర్!—"

"షటప్! యూ స్కౌండ్రల్! — నా భార్య సుమతి గురించి ఎవరేం చెప్పినా నేను నమ్మను. నేను సుమతిని నిరాదరణ చేసినా నన్నే తన భర్తగా ఆరాధిస్తోంది. నన్ను తన హృదయపీఠంపై అధిష్ఠించి పూజిస్తుందని నాకు తెలుసు. నా బాధను తెలుసుకోని నీలాంటి రాక్షసుల బారినుండి నన్ను రక్షించాలనే ఉద్దేశ్యంతో ఈ విషయాన్ని నాకు తెలియకుండా పోలీసులకు చెప్పి వుంటుందిగాని—దురుద్దేశ్యంతో కాదు.

"పోలీసులు నన్ను అరెస్ట్ చేశారు. ఇక డబ్బుమీద ఆశ వదులుకో!—నా అదృష్టం మంచిదైతే ఏనాటికైనా మనోరమను హత్యచేసిన నిన్ను పోలీసులు పట్టుకోక మానరు."

"మిస్టర్ ఆనంద్!—నీలాంటి వారిని యెలా లొంగదీయాలో నాకు తెలుసు. అందుకోసమే నీ భార్య సుమతిని నా అతిథిగా బంధించాను."

"ఆఁ!!—నా భార్యను బంధించావా?"

"తెల్లారేలోగా నాకు డబ్బు ముట్టకుంటే నీ భార్య వుండదు."

"దుర్మార్గుడా! నా భార్య నీకేం అపకారం చేసింది?"

"నాకు రెండు లక్షలు అందకముందే మనోరమ హత్య రహస్యం యిన్‌స్పెక్టర్ మనోహర్‌తో చెప్పింది. అందుకే సుమతిని వెంబడించి కిడ్నాప్ చేశాను."

వెనుక నిలబడి సంభాషణంతా విన్న మనోహర్ రిసీవర్ పెట్టెయ్యమని సౌంజ్ఞ చేశాడు.

ఆనంద్ రిసీవర్ పెట్టేశాడు.

"మిస్టర్ ఆనంద్! మీ భార్య సుమతి గురించి మీరేమీ

భయపడకండి. తెల్లారేలోగా మీ భార్యను నేను రక్షిస్తాను. మీరు నావెంట స్టేషన్‌కు రండి."

"నేను మనోరమను హత్య చెయ్యలేదు. నన్నెందుకు అరెస్ట్ చేస్తున్నారు?"

"హంతకులు దొరికేవరకు మీరు మా కస్టడీలోనే వుండాలి. బెయిల్ కోసం ప్రయత్నించకండి! తెల్లారేలోగా ఈ కేసును నేను పరిష్కరిస్తాను."

ఆనంద్ యింకేమీ చెప్పకుండా మనోహర్‌ను అనుసరించాడు.

7

మనోహర్ గేటు తెరుచుకుని మనోరమ యింటికి వెళ్ళాడు. ఇంటికి బీగం వేసివుంది.

చెట్టుక్రిందికి వచ్చాడు మనోహర్. మద్దయ్య నిండా కప్పుకొని కూర్చొని బీడీ దమ్ము కొడుతున్నాడు.

"మద్దయ్యా"—

మనోహర్‌ను గుర్తించి త్రాగుతున్న బీడీని అవతల పారేశాడు. "ఏమిటి యిన్‌స్పెక్టర్ బాబూ!" అని అడిగాడు లేవబోతూ.

"ఫరవాలేదు కూర్చో! ఇందా సిగరెట్! కాల్చు!" అని సిగరెట్ తీసియివ్వబోయాడు.

"వద్దు బాబూ!"

"నన్ను చూసి త్రాగుతున్న బీడీని పారేశావుగా! అందుకోసం సిగరెట్ యిస్తున్నాను. మళ్ళీ కాల్చవద్దువు గాని" అని సిగరెట్ యిచ్చి "మద్దయ్యా! శివకామయ్య యింటికి బీగం వేసివుంది. ఆమె కూతురు మంగళ కూడా యింట్లో లేనట్లుంది. వీళ్ళిద్దరూ యెక్కడికి వెళ్ళారు?"

"ఎక్కడకు వెళ్ళారో తెలియదు బాబూ!"

"ఎంత సేపయింది వెళ్ళి?"

"అర్థగంట అయింది బాబూ!"

"టాక్సీలో వెళ్ళారా?"

"ఇద్దరు నడిచే వెళ్ళారు బాబూ!"

అయితే ఆ యిద్దరు ఎక్కడికి వెళ్ళివుంటారు?... అని తనను తాను ప్రశ్నించుకొని సిగరెట్ కాలుస్తూ ఆలోచించసాగాడు మనోహర్.

"బాబుగారూ! మీకో విషయం చెప్పడం మరిచి పోయాను."

"ఏమిటి?"

"చీకటి పడింతరువాత శివరామయ్య ఎక్కడినుండో టాక్సీలో వచ్చాడు. గోనెసంచిలో గట్టిగా బిగించిన మూతను టాక్సీలోంచి దించి తనే యింట్లోకి ఎత్తుకు పోయాడు. మూట కదులుతుంటే అలాగే తంటాలుపడి లోపలికి తీసుకెళ్ళాడు. అప్పుడు నేను చెట్టుక్రింద లేను బాబూ! ఊళ్ళోకి వెళ్ళి అన్నం పెట్టించుకుని వస్తూ ఆ ఇంటి వెనకాలనుంచి గమనించాను. టాక్సీ వెళ్ళిపోయిం తరువాత యిక్కడికి వచ్చాను."

ఆ మూటలో శివరామయ్య ఏం తెచ్చాడో అతనికి అర్థమైంది.

మధ్యాహ్నం తనకు రిపోర్ట్ చేయడానికి వచ్చిన సుమ తిని, తిరిగి ఇంటికి వెళ్ళేటప్పుడు హంతకుడు ఆమెను కిడ్నాప్ చేసి ఎక్కడో దాచివుంచాడు. సాయంత్రం ఆనంద్ కు ఫోన్ చేసింతరువాత సుమతిని మూటలో బిగించి యిక్కడికి చేర్చి వుంటాడు.

సుమతిని లోపల వుంచి ఇంటికి బీగం వేయడంవల్ల ఆ యింట్లో యెవరూ లేరని అనుకోడానికి సుమతిని ఈ యింట్లో చేర్చి వుంటాడని ఊహించిన మనోహార్ వెంటనే మనోరమ యింటి దగ్గరికి వచ్చాడు.

రివాల్వర్‌తో బీగం బ్రద్దలు కొట్టాడు. లోపలికి ప్రవేశించాడు. గదులన్నీ వెదికాడు. సుమతిగాని, గోనెసంచి మూటగాని కనిపించలేదు.

పడగ్గదిలో మంచం క్రింద మనిషి మూలుగు వినిపించింది. వంగి మంచం క్రిందికి చూశాడు. సుమతి కాళ్ళు చేతులు బంధింపబడి వుంది. నోటికి అంటించిన ప్లాస్టర్ లూజు కావడంతో మూలుగు వినిపించింది.

మంచాన్ని పైకి లేపి సుమతి కట్లు ఊడదీశాడు మనోహార్. నోటికున్న టేప్ పెరికేశాడు.

సుమతి నిస్సహాయంగా మనోహార్ వైపు చూసింది. వెంటనే మాట్లాడలేకపోయింది. మంచినీళ్ళు కావాలంటూ చేత్తో సౌంజ్ఞ చేసింది. అక్కడే కూజాలో వున్న నీళ్ళు గ్లాసులో ఒంచి, తెచ్చి యిచ్చాడు. నీళ్లు త్రాగింది సుమతి.

అయిదు నిమిషాలకు నోరు విప్పి మాట్లాడగలిగింది సుమతి.

*　　　*　　　*

"మిస్టర్ గణేష్!... మనోరమను హత్య చేసింది నీవు, నీ ప్రియురాలు మంగళ. నా యూ ఆర్ అండర్ అరెస్ట్!" అన్నాడు మనోహార్ గంభీరంగా.

"ఇన్‌స్పెక్టర్! వాట్ ఆర్ యూ టాకింగ్?" దిమ్మెరబోయి అడిగాడు గణేష్.

"నువ్వు హంతకుడివి!... బ్లాక్ మెయిలర్‌వి!!"

"ఆనంద్ నా ప్రాణస్నేహితుడు! నేను అతని ఎస్టేట్‌లో సూపర్‌వైజరుగా పనిచేస్తున్నాను. అతని క్షేమం కోరేవాడిని!... నేను మనోరమను హత్య చేయించి వాడిని బ్లాక్ మెయిల్ చేస్తానా?...

"నిన్ను ప్రాణస్నేహితుడిగా భావించాడు కనుక నీకు తన ఎస్టేట్‌లో ఉద్యోగమిచ్చి ఆదరించాడు. తన రహస్యాలన్నీ నీతో చెప్పాడు. మనోరమమీద కోపంతో ఆమెను హత్య చేయించాలని, ఎవరితో ఆ పని జరుగుతుం దని నిన్ను సలహా అడిగాడు.

డబ్బుకోసం గడ్డి కరిచే మనిషివి నువ్వు! అవకాశం దొరికింది కదా అని రహస్యంగా ఒక పాకెట్ సైజు టేప్ రికార్డర్ సంపాదించావ్. మనోరమను హత్య చేయించ డానికి రౌడీ మస్తాన్‌ను కాంట్రాక్ట్ చేయించావ్. పని జరిగేవరకు డబ్బు యివ్వనని చెప్పమని ఆనంద్‌తో అన్నావ్. ఆనంద్ మస్తాన్‌తో అదేమాట చెప్పాడు. మస్తాన్ అందుకు అంగీకరించలేదు.

మస్తాన్ నిరాకరించిన తొందర్లో కోపంమీద ఆ హత్య నువ్వు చెయ్యకుంటే నేనే చేస్తానని అన్నాడు ఆనంద్. అమాయకుడైన ఆనంద్‌కు తెలియకుండా ఆ మాటలను టేప్ రికార్డు చేశావ్.

మనోరమ చెల్లెలు మంగళను నువ్వు ప్రేమించావ్. మంగళకు మనోరమ అంటే పడదు. ఆనంద్-రహస్యం మంగళతో చెప్పావు. అక్క మీద కసి తీర్చుకోవడానికి ఆస్తి అంతా పొందడానికి మంగళకు మంచి అవకాశం దొరికింది.

ఆ మధ్యాహ్నమే నేను రౌడీ మస్తాన్‌ను అరెస్ట్ చేసిన విషయం నీకు తెలియదు. మంగళతో ఆ హత్య చేయించావు. వెంటనే రౌడీ మస్తాన్‌లా తయారై ఆనంద్ ఇంట్లో ప్రత్యక్షమయ్యావు. నిన్ను చూసి మనోరమను మస్తాన్ హత్యచేసి తనతో బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ఆనంద్ అనుకున్నాడేగాని–నువ్వే మస్తాన్ వేషంలో వచ్చావని అతనికి తెలియదు.

"మీ సంభాషణంతా చాటుగా వుండి విన్న సుమతి, తన భర్తను కాపాడుకోడానికి అతనికి తెలియకుండా వచ్చి నాకు రిపోర్ట్ ఇచ్చింది. ఆ విషయం నీవు గమనించావు. ఆమె యింటికి వెళుతున్న సమయం చూసి ఎలాగో మోసంచేసి సుమతిని కిడ్నాప్ చేశావ్. సాయంత్రం–రెండులక్షలు యివ్వకుంటే ఆమెను ఈ లోకంనుండి దూరం చేస్తానని ఆనంద్‌కు ఫోన్ చేశావ్. అప్పుడు నేను అక్కడే వున్నాను."

"మస్తాన్ జైల్లో వున్నాడు. ఆనంద్ - మస్తాన్‌తో మర్డర్ కాంట్రాక్ట్ చేసిన విషయం నీకు తప్ప మరెవ్వరికీ తెలియదు. కనుక, బ్లాక్ మెయిలర్ నువ్వే అయివుంటావని భావించాను.

నీమీద నాకు పూర్తిగా అనుమానం కలిగింది. నువ్వు మనోరమ యింటిదగ్గర ప్రియురాలు మంగళతో ఉంటావని అక్కడికి వెళ్ళాను. ఇంటిదగ్గర బీగం వేసుంది. మధ్దయ్య వల్ల నాకు ముఖ్య విషయం తెలిసింది. వెంటనే బీగం బద్దలుచేసి, పడగ్గదిలో కాళ్ళు చేతులు బంధించి, అరవకుండా నోటికి ప్లాస్టర్ అంటించి నిస్సహాయస్థితిలో పడి

వున్న సుమతిని రక్షించాను. అంతేకాదు. మీరు స్టోర్ రూమ్‌లో బంధించిన శివరామయ్యను కూడా రక్షించాను. మిస్టర్ గణేష్!......'' అని మనోహర్ ఏదో చెప్పబో తుంటే మధ్యలో కలుగజేసుకొని గణేష్—

''...ఇన్‌స్పెక్టర్! సుమతిని, శివరామయ్యను మీరు రక్షించారా!''

''అవును. వారిద్దరి సాక్ష్యంవల్ల నే మంగళను అరెస్ట్ చెయ్యడం జరిగింది. రౌడీ మస్తాన్‌లాగా, శివరామయ్య లాగా చాలా చక్కగా నటించావు. ఇక పద'' అంటూ బయటికి నడిచాడు ఇన్‌స్పెక్టర్.

-: ఐ పో యిం ది :-